

క్లుప్తంగా

బైక్‌లను దగ్ధం చేసిన నిందితుల అరెస్టు

వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ, సీఐలు

నూజివీడు: ఆగిరిపల్లి మండలం ఈదులగూడెంకు చెందిన వైఎస్సార్‌సీపీ రైతు విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు ఈలప్రోలు వెంకటసుబ్బయ్య ఇంటి ఆవరణలో ఉంచిన ద్విచక్ర వాహనాలను దగ్ధం చేసిన ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్లు డీఎస్పీ కేవీవీఎన్‌వీ ప్రసాద్ తెలిపారు. పట్టణంలోని డీఎస్పీ కార్యాలయంలో సోమవారం విలేకర్ల సమావేశంలో డీఎస్పీ వివరాలు వెల్లడించారు. ఈనెల 9వ తేదీ అర్ధరాత్రి ఈలప్రోలు వెంకట సుబ్బయ్య ఇంటి ఆవరణలోని షెడ్డులో పెట్టిన బైక్‌ను, స్కూటీని దగ్ధం చేశారు. బాధితుడు ఫిర్యాదు చేయగా సీఐ నాగేంద్రకుమార్ ఆధ్వర్యంలో దర్యాప్తు జరిపి ఆవాల హేమంత్, పండుబోయిన మహేష్, తేళ్ల శోభనాద్రిలను నిందితులుగా గుర్తించామన్నారు. ఆర్థిక లావాదేవీల నేపథ్యంలో వీరు వెంకట సుబ్బయ్యపై కక్ష పెంచుకొని బైక్, స్కూటీలను దగ్ధం చేసినట్లు డీఎస్పీ తెలిపారు.

గ్యాస్ లీకై పూరిల్లు దగ్ధం

అగ్నిప్రమాదంలో దగ్ధమైన పూరిల్లు

ముసునూరు: సిలిండర్ నుంచి గ్యాస్ లీకై మంటలు చెలరేగి పూరిల్లు దగ్ధమైన ఘటన ముసునూరులో సోమవారం చోటుచేసుకుంది. తులిమెల్లి రవి భార్య గంగాదేవి టీ పెట్టేందుకు గ్యాస్ పొయ్యి వెలిగిస్తుండగా గ్యాస్ లీకై మంటలు చెలరేగాయి. పూరిల్లు పూర్తిగా దగ్ధమైంది. భయభ్రాంతులకు గురైన కుటుంబ సభ్యులు ఇంట్లో నుంచి బయటకు పరుగులు తీశారు. రెవెన్యూ అధికారులు ఘటనా స్థలాన్ని పరిశీలించి రూ.లక్ష ఆస్తి నష్టం వాటిల్లినట్లు అంచనా వేశారు.

రేషన్ బియ్యం పట్టివేత

తాడేపల్లిగూడెం (టీఓసీ): పట్టణంలో అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని రెవెన్యూ అధికారులు పట్టుకున్నారు. స్థానిక సంజీవనగర్ హైస్కూల్ సమీపంలో సుమారు 750 కిలోల అక్రమ బియ్యాన్ని సీజ్ చేశారు. ముందస్తు సమాచారంతో సివిల్ సప్లైస్ డీటీ నాగమణి ఆధ్వర్యంలో సిబ్బంది ఈ దాడులు నిర్వహించారు. కాగా, ఇటీవల దెందులూరు సమీపంలో పట్టుబడిన పీడీఎస్ బియ్యం వ్యాపారి తాడేపల్లిగూడెంకు చెందిన వ్యక్తిగా అధికారులు గుర్తించారు.

శరవేగంగా పొగాకు నాట్లు

- పొగాకు నారుమడులకు పెరిగిన డిమాండ్
- గిట్టుబాటు ధరపైనే రైతుల ఆశ

అచ్చియ్యపాలెం సమీపంలో పొగాకు నారుమడులు వేస్తున్న దృశ్యం

పొగాకు నారుమడులు

బుట్టాయగూడెం: గత రెండేళ్లుగా ఒడిదుడుకులు ఎదురవుతున్నప్పటికీ, రైతులు ఈ ఏడాది కూడా పొగాకు సాగుకు సిద్ధమయ్యారు. 2026–27 కాలానికి ప్రధాన వాణిజ్య పంటగా జిల్లాలోని ఏజెన్సీ మెట్ట ప్రాంతంలో వర్జీనియా పొగాకు సాగుకు రైతులు శ్రీకారం చుట్టారు. ఒకపక్క పొగాకు నారుమడులు ఆశాజనకంగా ఉండగా, మరొకపక్క నాట్లు వేసే పనుల్లో రైతులు ముమ్మరంగా నిమగ్నమయ్యారు. ఏజెన్సీ మెట్ట ప్రాంతంలోని బుట్టాయగూడెం, జీలుగుమిల్లి, జంగారెడ్డిగూడెం, కొయ్యలగూడెం, గోపాలపురం, దేవరపల్లి మండలాల్లో గత వారం రోజులుగా పొగాకు నాట్ల పనులు శరవేగంగా జరుగుతున్నాయి. కనీసం ఈ ఏడాదైనా తమకు ఆశించిన స్థాయిలో గిట్టుబాటు ధర లభిస్తుందని గిరిజన రైతులు ఆశగా ఎదురుచూస్తున్నారు.

అధిక దిగుబడి ఇచ్చే వంగడాల సాగు

వర్జీనియా పొగాకు నాట్లకు సంబంధించి అధిక దిగుబడినిచ్చే వంగడాలను రైతులు సాగు చేస్తున్నారు. సీటీఆర్ఐ, ఐటీసీ సంస్థల నుంచి ఎల్‌వి–7, 1353 వంటి రకాలతో పాటు మరికొన్ని నూతన వంగడాలను వినియోగిస్తున్నారు. ఇవి ఎకరాకు 12 నుంచి 14 క్వింటాళ్ల వరకు దిగుబడి ఇస్తాయని రైతులు చెబుతున్నారు. కాగా జంగారెడ్డిగూడెం–1, 2, కొయ్యలగూడెం, గోపాలపురం, దేవరపల్లి వేలం కేంద్రాల పరిధిలో సుమారు 12,938 మంది రైతులు, దాదాపు 15,219 బారన్‌లు కలిగి ఉన్నట్లు అధికారులు తెలిపారు.

ఏజెన్సీ మెట్ట ప్రాంతంలో తగ్గుతున్న జీడిమామిడి

వర్జీనియా పొగాకు సాగు లాభసాటిగా ఉండడంతో పాటు కౌలు ధర కూడా అధికంగా వస్తుండడంతో, ఏజెన్సీ మెట్ట ప్రాంతంలో రైతులు జీడిమామిడి తోటలను తొలగిస్తున్నారు. ఆ భూముల్లో మల్చింగ్ విధానం, బిందు సేద్యం ద్వారా పొగాకు పంటను సాగు చేస్తున్నారు. ఇప్పటికే బుట్టాయగూడెం మండలంలోని అచ్చయ్యపాలెం, బుట్టాయగూడెం, దొరమామిడి, రెడ్డిగణపవరం, తూర్పురేగులకుంట తదితర గ్రామాల్లో పొగాకు నాట్ల పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. అదేవిధంగా జీలుగుమిల్లి మండలం ములగలంపల్లి, కామయ్యపాలెం, రాచన్నగూడెం, జీలుగుమిల్లి, పాలచర్ల తదితర గ్రామాల్లో నాట్ల పనులు వేగవంతమయ్యాయి. వీటితో పాటు కొయ్యలగూడెం, గోపాలపురం, దేవరపల్లి మండలాల్లోనూ పొగాకు నాట్లు వేస్తున్నారు.

నారుమళ్లకు పెరిగిన డిమాండ్

ఎల్ నినో ప్రభావానికి తోడు అస్నా తుపాను కారణంగా కురిసిన భారీ వర్షాలకు పొగాకు నారుమడులు దెబ్బతినడంతో, పలు చోట్ల నాణ్యమైన నారుకు తీవ్ర డిమాండ్ ఏర్పడింది. ప్రస్తుతం ట్రేలలో నాటడానికి 6 వేల మొక్కలు రూ. 2,500 వరకు ధర పలుకుతున్నట్లు రైతులు చెబుతున్నారు. అలాగే నాట్లకు సిద్ధంగా ఉన్న సాధారణ నారు ఎకరాకు (6 వేల మొక్కలు) రూ. 5 వేల పైబడి విక్రయిస్తున్నారు.

పొగాకు నాట్ల పనులు ప్రారంభించాం

> ప్రస్తుతం వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉండడంతో పొగాకు నాట్ల పనులు ప్రారంభించాం. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు అక్కడక్కడ నారుమడులు దెబ్బతినడంతో ఇప్పుడు పొగాకు నారుకు డిమాండ్ పెరిగింది. పొగాకు బోర్డు అధికారులు సూచించిన నిబంధనల ప్రకారమే నాట్లు వేస్తున్నాం. ఈ సంవత్సరం పొగాకు పంటకు మంచి గిట్టుబాటు ధర వచ్చి రైతులకు మేలు జరగాలని కోరుకుంటున్నాం.
>
> – సయ్యద్ బాజీ, పొగాకు రైతు, అచ్చయ్యపాలెం, బుట్టాయగూడెం మండలం

దసరా మండపం ముస్తాబు

రంగులు వేస్తున్న సిబ్బంది

ద్వారకాతిరుమల: క్షేత్రంలోని చెరువు వీధిలో ఉన్న దసరా మండపాన్ని దేవస్థానం సిబ్బంది సర్వాంగ సుందరంగా ముస్తాబు చేస్తున్నారు. విజయదశమి పండుగ నాడు చినవెంకన్నకు ఈ మండపంలో శమీ పూజను నిర్వహించడం సంప్రదాయంగా వస్తోంది. దీన్ని పురస్కరించుకుని మండపానికి రంగులు వేస్తున్నారు. ఈనెల 20న రాత్రి ఈ మండపంలో శ్రీవారికి నిర్వహించే శమీ పూజలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొనాలని ఆలయ ఈఓ వేంద్ర త్రినాధరావు కోరారు.

మహిళ ఆత్మహత్య

ముదినేపల్లి రూరల్: బకాయిలు సకాలంలో చెల్లించలేదనే అవమానభారంతో వివాహిత ఎలుకలమందు తిని ఆత్మహత్యకు పాల్పడింది. మండలంలోని గురజ గ్రామానికి చెందిన కె ఆదిలక్ష్మి (37) డ్వాక్రా గ్రూపులో సభ్యురాలిగా ఉంటూ రుణం తీసుకుంది. పెద్దకొడుకు కళాశాలలో చదువుతుండగా సకాలంలో ఫీజులు కట్టలేకపోయారు. అటు డ్వాక్రా రుణం, ఇటు కుమారుడి ఫీజు చెల్లించలేదనే అవమానభారంతో ఎలుకలమందు తిని ఆత్మహత్యకు పాల్పడగా చికిత్స నిమిత్తం గుడివాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో గుంటూరు ప్రభుత్వాసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందినట్లు తెలిపారు. ఆదిలక్ష్మ భర్త రాంబాబు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఏలూరులో నకిలీ డీఎస్పీ అరెస్టు

- పోలీస్ ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులను మోసం చేస్తున్న కేటుగాడు
- నిందితుడి నుంచి రూ.5.50 లక్షలు చోరీ సొత్తు రికవరీ

నకిలీ పోలీస్ డ్రెస్‌ను పరిశీలిస్తున్న ఎస్పీ శివకిషోర్, చిత్రంలో డీఎస్పీ శ్రావణ్‌కుమార్

ఏలూరు టౌన్: చదివింది పదో తరగతే అయినప్పటికీ, గుంటూరు జిల్లా డీఎస్పీనంటూ ప్రగల్భాలు పలుకుతూ, ఉద్యోగాలు ఇప్పిస్తాననే నెపంతో రూ.26 లక్షలు కాజేసిన ఓ అంతర్రాష్ట్ర నకిలీ పోలీసును ఏలూరు టూటౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ కొమ్మి ప్రతాప్ శివకిశోర్ ఈ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ వై.ప్రసాదరావు, ఏలూరు డీఎస్పీ డి.శ్రావణ్‌కుమార్, టూటౌన్ సీఐ అశోక్‌కుమార్, త్రీటౌన్ సీఐ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కేసు పూర్వాపరాలు

తెలంగాణ రాష్ట్రం, సూర్యాపేట జిల్లా మట్టపల్లి గ్రామానికి చెందిన బత్తుల శ్రీనివాస్ అలియాస్ శ్రీను పదో తరగతి వరకు చదివాడు. గోల్డ్ బిజినెస్ చేస్తున్నానని, గుంటూరు జిల్లాలో డీఎస్పీగా విధులు నిర్వర్తిస్తున్నానని నమ్మిస్తూ నిరుద్యోగులను, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న మహిళలను మోసం చేయడాన్ని అలవాటుగా మార్చుకున్నాడు. పోలీసు యూనిఫాంలో హడావుడి చేస్తూ, లగ్జరీ హోటళ్లలో బస చేస్తూ మాయమాటలతో అమాయకులను నమ్మించేవాడు. ఈ క్రమంలోనే ఏలూరుకు చెందిన పాలిక రంగ వీరబాబు నుంచి రూ.18 లక్షలు, దండిపాటి గణేష్ నుంచి రూ.8 లక్షలు వసూలు చేసి, వారికి పోలీసు శాఖలో సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ) ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మబలికాడు. అనంతరం ఇద్దరికీ నకిలీ నియామక పత్రాలు అందజేయడమే కాకుండా, వారిచేత పోలీసు యూనిఫామ్, బూట్లు, బెల్టు, టోపీ, నేమ్ ప్లేట్లను కూడా కొనుగోలు చేయించాడు. తాము ఉద్యోగం సాధించామని సంబరపడ్డ బాధితులకు, అతడు నకిలీ డీఎస్పీ అని ఆలస్యంగా తెలియడంతో ఏలూరు టూటౌన్ పోలీసులను ఆశ్రయించారు.

ఏలూరులో చిక్కిన నిందితుడు

బాధితుల ఫిర్యాదు మేరకు క్రైమ్ నంబర్ 227/2026 కింద కేసు నమోదు చేసిన పోలీసులు, డీఎస్పీ శ్రావణ్‌కుమార్ పర్యవేక్షణలో టూటౌన్ సీఐ అశోక్‌కుమార్, ఎస్సై మధువెంకట రాజా, హెడ్ కానిస్టేబుల్ రవిచంద్‌లతో కూడిన ప్రత్యేక బృందాన్ని రంగంలోకి దించారు. ఈ బృందం ఈ నెల 11న సాయంత్రం ఏలూరు ఫైర్‌స్టేషన్ సెంటర్ సమీపంలోని ఒక హోటల్‌లో నిందితుడిని అదుపులోకి తీసుకుంది. నిందితుడి వద్ద నుంచి రూ.5.50 లక్షల నగదు, నకిలీ అపాయింట్‌మెంట్ ఉత్తర్వులు, పోలీసు శాఖకు చెందిన రబ్బరు స్టాంపులు, పోలీసు యూనిఫామ్, వాకీటాకీలను స్వాధీనం చేసుకున్నారు. శ్రీనివాస్‌పై గతంలో రాజమహేంద్రవరం 2టౌన్, మట్టంపల్లి, సూర్యాపేట, నరసరావుపేట రూరల్, త్రిపురాంతకం, చిలకలూరిపేట పోలీస్‌స్టేషన్లలోనూ ఇదే తరహా కేసులు నమోదైనట్లు పోలీసులు తెలిపారు. నిందితుడిని చాకచక్యంగా పట్టుకున్న ఎస్సై బి.మధువెంకట రాజా, హెడ్ కానిస్టేబుల్ కె.రవిచంద్‌లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

భగ్న ప్రేమికుల బలవన్మరణం

- నాలుగు కుటుంబాల్లో విషాదం మిగిల్చిన భగ్న ప్రేమికులు
- కలుపు మందు తాగి ఆత్మహత్య

కొండేటి కిషోర్ మృతదేహం

గూడూరి తేజశ్రీ గంగా మహాలక్ష్మి మృతదేహం

పెనుగొండ: లేత వయసులో చిగురించిన ప్రేమ అది. వేర్వేరుగా పెళ్లిళ్లయి ఏళ్లు గడిచినా ఆ బంధం వీడలేదు. వారి ప్రవర్తనపై పెద్దలు హెచ్చరించడంతో, ఇక కలసి జీవించలేమని భావించి కలుపు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ విషాదకర సంఘటన పెనుగొండ మండలంలో చోటుచేసుకుంది. పెనుగొండ ఎస్సై గంగాధర్ తెలిపిన వివరాల ప్రకారం... తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం ఖండవల్లి గ్రామానికి చెందిన కొండేటి కిషోర్ (31), గూడూరి తేజశ్రీ గంగా మహాలక్ష్మి (36) చిన్నతనంలోనే ప్రేమించుకున్నారు. కులాలు వేరు కావడం, ఇతర కారణాల వల్ల వీరి వివాహానికి పెద్దలు అంగీకరించలేదు. దీంతో ఇద్దరికీ వేర్వేరు వ్యక్తులతో వివాహాలు జరిపించారు. కిషోర్‌కు కాకరపర్రుకు చెందిన కుమారితో వివాహమవగా ఒక బాబు ఉన్నాడు. తేజశ్రీకి తణుకు పరిధిలోని టీ.వేమవరానికి చెందిన నాగరాజుతో వివాహం జరగగా, వీరికి 13 ఏళ్ల కుమారుడు ఉన్నాడు. వివాహాలై పిల్లలు పుట్టినా వీరిద్దరి మధ్య సాన్నిహిత్యం కొనసాగింది. విషయం తెలుసుకున్న ఇరు కుటుంబాల పెద్దలు ఇటీవల ఇద్దరినీ తీవ్రంగా హెచ్చరించారు. తమను ఇక కలవనివ్వరని భావించిన వీరు, ఈ నెల 10న ఇళ్ల నుంచి వెళ్లిపోయారు. పెనుగొండ మండలం కామధేనువులంకకు చేరుకుని ఆదివారం కలుపు మందు తాగి, బంధువులకు ఫోన్ చేసి చెప్పారు. వెంటనే బంధువులు 108 వాహనంలో వారిని ప్రైవేటు ఆసుపత్రికి తరలిచారు. చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం కిషోర్, సాయంత్రం తేజశ్రీ మృతి చెందారు. వీరి మృతితో నాలుగు కుటుంబాల్లో తీవ్ర విషాదం అలముకుంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

క్రీడల్లో రాణిస్తే మంచి గుర్తింపు

మాజీ ఎమ్మెల్యే మేకా ప్రతాప్

ANDHRA KABADDI ASSOCIATION

టోర్నమెంట్‌లో విజేతలకు బహుమతులను, కప్‌ను అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే మేకా ప్రతాప్

నూజివీడు: క్రీడల్లో రాణించడం ద్వారా క్రీడాకారులకు సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని నూజివీడు మాజీ ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. ఏపీ కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎల్‌ఆర్‌డీ స్పోర్ట్స్ అండ్ డిఫెన్స్ అకాడమీ నిర్వహించిన అండర్–16 బాలబాలికల ఇంటర్ డిస్ట్రిక్ట్ కబడ్డీ పోటీలు నూజివీడులో ముగిశాయి. ఈ పోటీల విజేతలకు నిర్వహించిన బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. నూజివీడులో రాష్ట్ర స్థాయి కబడ్డీ టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించడం గర్వకారణమని ఆయన కొనియాడారు. తల్లిదండ్రులు తమ పిల్లలను చదువుతో పాటు క్రీడల్లో కూడా ప్రోత్సహించాలని కోరారు. విద్యార్థులకు ఏ క్రీడపై ఆసక్తి ఉందో కోచ్‌లు, పీడీ, పీఈటీలు గుర్తించి, వారికి సరైన శిక్షణ ఇచ్చి జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్. రామదాసు, కబడ్డీ అసోసియేషన్ నాయకులు, నిర్వాహకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

పోటీల విజేతలు

బాలికల విభాగం: శ్రీకాకుళం (ప్రథమ స్థానం), కర్నూలు (ద్వితీయ స్థానం), చిత్తూరు (తృతీయ స్థానం).

బాలుర విభాగం: బాపట్ల (ప్రథమ స్థానం), నెల్లూరు (ద్వితీయ), తిరుపతి (తృతీయ).

ఇద్దరు పిల్లలతో సహా వివాహిత అదృశ్యం

ముదినేపల్లి రూరల్: ఇద్దరు పిల్లలతో సహా ఓ వివాహిత అదృశ్యమైన సంఘటన చిగురుకోటలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన పి. సురేష్‌కు ఏడేళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. కాగా, మూడు నెలల క్రితం భార్య ఫోన్‌లో ఇతరులతో మాట్లాడుతుండటం గమనించిన సురేష్ ఆమెను మందలించాడు. స్థానిక సిరామిక్స్ కంపెనీలో పనిచేస్తున్న సురేష్, ఆదివారం ఉదయం విధులకు వెళ్లి మధ్యాహ్నం ఇంటికి తిరిగి వచ్చాడు. అప్పటికే ఇంట్లో భార్య, పిల్లలు కనిపించకపోవడంతో అనుమానం వచ్చి బంధువులను విచారించాడు. తాము పుట్టింటికి వెళ్తున్నట్లు భార్య తమతో చెప్పిందని బంధువులు తెలిపారు. అయితే అత్తవారింటికి ఫోన్ చేసి విచారించగా, వారు అక్కడికి రాలేదని తేలింది. దీంతో పరిసర ప్రాంతాల్లో ఎంత గాలించినా వారి ఆచూకీ లభించకపోవడంతో సురేష్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

ఆడుకుంటానికి వెళ్లి.. అనంత లోకాలకు

బాలుడు గౌతమ్ మృతదేహం

కామవరపుకోట: స్నేహితులతో కలిసి ఆడుకోవడానికి వెళ్లిన ఓ బాలుడు అనంతాలోకాలకు చేరడంతో ఆ కుటుంబంలో తీరని విషాదం మిగిలింది. చెరువులో పడి బాలుడు ప్రాణాలు కోల్పోయిన ఘటన కామవరపుకోట మండలం ఈస్ట్ యడవల్లి గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం యడవల్లి గ్రామానికి చెందిన మానుకొండ పండు కుమారుడు గౌతమ్ (11) స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్నాడు. దసరా సెలవులు కావడంతో తోటి పిల్లలతో కలిసి ఆడుకునేందుకు బయటకు వెళ్లాడు. ఈ క్రమంలో సమీపంలో ఉన్న చెరువులో పిల్లలతో కలిసి సరదాగా దిగి ప్రమాదవశాత్తు జారిపడిపోయాడు. నీటి లోతు ఎక్కువగా ఉండటంతో ఈత రాక, బయటకు రాలేక మునిగిపోయాడు. తోటి పిల్లలు కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు పరుగున వచ్చి బాలుడ్ని బయటకు తీసి కామవరపుకోట ప్రభుత్వాసుపత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించారు. గౌతమ్ మృతిపై ఆ తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న తీరు ప్రతి ఒక్కరినీ కంటతడి పెట్టించింది.

చోరీ కేసులో ఇద్దరి అరెస్టు

ఏలూరు టౌన్: పిల్లల పట్ల ప్రతి తండ్రీ, తల్లి బాధ్యతగా ఉంటూ వారి ప్రవర్తనను నిరంతరం పర్యవేక్షించాలని, బాలలు చెడు వ్యసనాలకు బానిసలై నేరప్రవృత్తికి అలవాటు పడటం సమాజానికి తీవ్ర నష్టమని ఏలూరు జిల్లా ఎస్పీ కొమ్మి ప్రతాప్ శివకిశోర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఏలూరు మినీ బైపాస్ రోడ్డులోని టైర్ల షాపులో ఇటీవల జరిగిన భారీ దొంగతనం కేసును ఏలూరు త్రీటౌన్ పోలీసులు వేగంగా దర్యాప్తు చేసి, ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. ఇందులో ప్రధాన నిందితుడు మైనర్ (చట్టంతో విభేదించిన బాలుడు) కావడంతో ఎస్పీ ఈ సందర్భంగా తల్లిదండ్రుల బాధ్యతను గుర్తు చేస్తూ హితవు పలికారు. ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు.

కేసు వివరాలు:

ఏలూరు మినీబైపాస్ రోడ్డులోని బ్రిడ్జిస్టోన్ టైర్ల షాపు షట్టర్ తాళాలను ఈ నెల 5న రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు పగులగొట్టి, లోపలికి ప్రవేశించి రూ.2.50 లక్షల నగదును అపహరించుకెళ్లారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఏలూరు త్రీటౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. డీఎస్పీ డి.శ్రావణ్‌కుమార్ పర్యవేక్షణలో, త్రీటౌన్ సీఐ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఎస్సై పి.రాంబాబు, సిబ్బందితో కూడిన ప్రత్యేక బృందం దర్యాప్తు చేపట్టింది. నేర స్థలంలో లభించిన ఆధారాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి నిందితులను పట్టుకున్నారు. ఈ కేసులో ఏ1 నిందితుడు చట్టంతో విభేదించిన బాలుడు కాగా, అతనిపై గతంలోనూ ఏలూరు వన్‌టౌన్, టూటౌన్ పోలీస్‌స్టేషన్లలో పలు చోరీ కేసులు నమోదై ఉన్నాయి. ఏ2 నిందితుడిగా ఏలూరు మార్కండేయస్వామి గుడి ప్రాంతానికి చెందిన కొప్పున సాయికృష్ణను గుర్తించారు. నిందితుల నుంచి రూ.1.50 లక్షల నగదుతో పాటు రూ.60 వేల విలువైనఐఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ వై.ప్రసాదరావు, డీఎస్పీ డి.శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్‌డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి : పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం – 530003.
Ph : 0891 - 2739126, Mobile : 96669 09050, E-mail: sbi.10077@sbi.co.in

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ జి. నాగేశ్వరరావు, మొబైల్ నెం.97045 57261

Appendix – IV – A
[See Proviso to rule 8(6)]

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

1 సెక్యూర్డ్ క్రెడిటార్ స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి ఋణగ్రహీత(లు): శ్రీమతి కూచిమంచి నాగ దుర్గ శిరీష, భర్త : శ్రీ శ్రీనివాస సుబ్రహ్మణ్యం, 3వ లైను, డోర్ నెం.59ఎ-18-15, ఫన్ టైమ్స్ క్లబ్ దగ్గర, టీచర్స్ కాలనీ, విజయవాడ, కృష్ణా జిల్లా-520008. వేరొక చిరునామా: శ్రీమతి కూచిమంచి నాగ దుర్గ శిరీష, భర్త : శ్రీనివాస సుబ్రహ్మణ్యం, ఫ్లాట్ నెం.22, ఎన్ఎస్ఆర్ నగర్, 5వ రోడ్డు, పంట కాలువ రోడ్డు, విజయవాడ. వేరొక చిరునామా: శ్రీమతి కూచిమంచి నాగ దుర్గ శిరీష, భర్త : శ్రీనివాస సుబ్రహ్మణ్యం, ఇ.నెం.60-6-7, 3వ లైన్, సిద్ధార్థ నగర్, మొగల్రాజపురం, విజయవాడ - 520008. వారు తేది.02-01-2020 నాటి డిమాండ్ నోటీసు ప్రకారం చెల్లించవలసిన బకాయి మొత్తము రూ.29,50,489/- (అక్షరాల ఇరవై తొమ్మిది లక్షల యాభై వేల నాలుగు వందల ఎనభై తొమ్మిది రూపాయలు మాత్రమే) మరియు ప్రస్తుత బకాయి మొత్తము తేది.07.10.2026 నాటికి రూ.66,22,863/- (అక్షరాల అరవై ఆరు లక్షల ఇరవై రెండు వేల ఎనిమిది వందల అరవై మూడు రూపాయలు మాత్రమే) + తేది.08.10.2026 నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొదలగునవి (మునుపటి జమలు మినహాయించిన తరువాత) వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి వారిచే లాంఛనాత్మక స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖాలో ఉన్న దిగువ వివరించిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా ఉన్నది అలానే" "ఏది ఎలా వుంటే అలానే" "అక్కడ ఏది ఉన్నదో అది" పద్ధతిపై తేది.30-10-2026న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇందుమూలముగా సూచించటమైనది.

బిడ్డర్లు వేలం తేదీకి ముందే https://baanknet.com/eauction-psb/x-login లో అనుసరించే విధానం ప్రకారం, అవసరమైన KYC పత్రాలు మరియు రిజిస్ట్రేషన్ ఫీజును సమర్పించి, అదే లింక్ https://baanknet.com/eauction-psb/x-login ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవాలి.

బహిరంగ ఇ-వేలం తేదీ & సమయం : 30-10-2026, ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు (ప్రతీ బిడ్‌కు 10 ని॥ల అపరిమిత పొడిగింపుతో)

ఆస్తుల వివరములు	రిజర్వు ధర (రూ.)	ధరావత్తు ధర (రూ.)	బిడ్ పెంపుదల (రూ.)	తనిఖీ తేది మరియు సమయం
శ్రీమతి కూచిమంచి నాగ దుర్గ శిరీష, భర్త: శ్రీ శ్రీనివాస్ సుబ్రహ్మణ్యం గారికి చెందిన ఆస్తి : పశ్చిమగోదావరి జిల్లా, వట్లూరు సబ్ రిజిస్ట్రీ, పెదవేగి మండలం, దుగ్గిరాల గ్రామం మరియు పంచాయితీ, ఆర్.ఎస్.నెం. 427/4, 429/1 & 429/7లో మొత్తం 464.05 చ॥గ॥లు (250.25 చ॥గ॥లు + 151.60 చ॥గ॥లు + 62.20 చ॥గ॥లు) విస్తీర్ణంలో ప్లాటు నెంలు.విజిపి-2, 5, 6లో గల యావదాస్తి శ్రీమతి కూచిమంచి నాగ దుర్గ శిరీష, భర్త: శ్రీనివాస సుబ్రహ్మణ్యం (రిజిస్టర్డ్ దాఖ్యుమెంట్ నెం.3143/2016, తేది: 27-09-2016, ప్రకారం) ప్లాటు నెం.విజిపి-2లో గల 250.25 చ॥గ॥లకు హద్దులు: తూర్పు: ప్లాటు నెం.విజిపి-3లో గల స్థలం, దక్షిణం: రోడ్డు, పడమర: రోడ్డు, ఉత్తరం: ప్లాటు నెం.విజిపి-1లో గల స్థలం. ప్లాటు నెం.5లో గల 151.60 చ॥గ॥లకు హద్దులు: తూర్పు: దిగువ తెలుపబడిన 3వ ఐటమ్‌లో గల ప్లాటు నెం.6, దక్షిణం: హక్కుదారు వదలిన స్థలం, పడమర: రోడ్డు, ఉత్తరం: ప్లాటు నెం.విజిపి-1లో గల స్థలం. ప్లాటు నెం.6లో గల 62.20 చ॥గ॥లకు హద్దులు: తూర్పు: హక్కుదారు వదలిన స్థలం, దక్షిణం: హక్కుదారు వదలిన స్థలం, పడమర: పైన తెలుపబడిన 2వ ఐటమ్‌లో గల ప్లాటు నెం.5, ఉత్తరం: రోడ్డు. పైన తెలిపిన ఐటమ్ నెం.1 నుండి 3ల మొత్తం విస్తీర్ణం 464.05 చ॥గ॥ల నివాస ఖాళీ స్థలం.	23,66,000/-	2,36,600/-	10,000/-	14-10-2026 నుండి 29-10-2026 వరకు, ఉ॥10 గం॥ల నుండి సా॥ 04. గం॥ల వరకు

2 సెక్యూర్డ్ క్రెడిటార్ స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి ఋణగ్రహీత(లు): శ్రీమతి కొనకళ్ళ వెంకట సత్య సరోజ, భర్త : మహేశ్వర శ్రీనివాస్, ఇ.నెం. 76-3-9/2ఎ, ఆశ్రమం వీధి, భవానీపురం, విజయవాడ (అర్బన్), విద్యాధరపురం, కృష్ణాజిల్లా - 520012. వారు తేది.18-07-2019 నాటి డిమాండ్ నోటీసు ప్రకారం చెల్లించవలసిన బకాయి మొత్తము రూ.24,67,114/- (అక్షరాల ఇరవై నాలుగు లక్షల అరవై ఏడు వేల నూట పద్నాలుగు రూపాయలు మాత్రమే) మరియు ప్రస్తుత బకాయి మొత్తము తేది.07.10.2026 నాటికి రూ.52,39,551/- (అక్షరాల యాభై రెండు లక్షల ముప్పై తొమ్మిది వేల ఐదు వందల యాభై ఒక్క రూపాయలు మాత్రమే) + తేది.08.10.2026 నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొదలగునవి (మునుపటి జమలు మినహాయించిన తరువాత) వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి వారిచే లాంఛనాత్మక స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖాలో ఉన్న దిగువ వివరించిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా ఉన్నది అలానే" "ఏది ఎలా వుంటే అలానే" "అక్కడ ఏది ఉన్నదో అది" పద్ధతిపై తేది.30-10-2026న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇందుమూలముగా సూచించటమైనది.

బిడ్డర్లు వేలం తేదీకి ముందే https://baanknet.com/eauction-psb/x-login లో అనుసరించే విధానం ప్రకారం, అవసరమైన KYC పత్రాలు మరియు రిజిస్ట్రేషన్ ఫీజును సమర్పించి, అదే లింక్ https://baanknet.com/eauction-psb/x-login ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవాలి.

బహిరంగ ఇ-వేలం తేదీ & సమయం : 30-10-2026, ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు (ప్రతీ బిడ్‌కు 10 ని॥ల అపరిమిత పొడిగింపుతో)

ఆస్తుల వివరములు	రిజర్వు ధర (రూ.)	ధరావత్తు ధర (రూ.)	బిడ్ పెంపుదల (రూ.)	తనిఖీ తేది మరియు సమయం
శ్రీమతి కొనకళ్ళ వెంకట సత్య సరోజ, భర్త: శ్రీ కొనకళ్ళ మహేశ్వర శ్రీనివాస్ గారికి చెందిన ఆస్తి: పశ్చిమ గోదావరి జిల్లా, వట్లూరు ఎస్ఆర్ఓ, పెదవేగి మండలం, దుగ్గిరాల గ్రామం మరియు గ్రామ పంచాయితీ వద్ద ఆర్.ఎస్.నెం. 427/4, 429/1 మరియు 429/7 లోని మొత్తం 340.35 చ॥గ॥ల విస్తీర్ణంలో గల ఖాళీ నివాస ప్లాట్ నెం.లు 1 మరియు 2ల యావత్తు ఆస్తి సేల్ డీడ్ నెం.2269/2016, తేది.16.07.2016 ప్రకారం శ్రీమతి కొనకళ్ళ వెంకట సత్య సరోజ, భర్త: శ్రీ కొనకళ్ళ మహేశ్వర శ్రీనివాస్ గారి పేరున కలదు. హద్దులు : తూర్పు : రోడ్డు – 71'-3", దక్షిణం : అమ్మకందారు విడిచిపెట్టిన స్థలం – 43'-0", పడమర: అమ్మకందారు విడిచిపెట్టిన స్థలం – 71'-3", ఉత్తరం : ప్లాట్ నెం.3 - 43'-0".	17,36,000/-	1,73,600/-	10,000/-	14-10-2026 నుండి 29-10-2026 వరకు, ఉ॥10 గం॥ల నుండి సా॥ 04. గం॥ల వరకు

ఎన్‌కంబరెన్స్ (జంఝాటములు): అధీకృత అధికారి యొక్క ఉత్తమ జ్ఞానం మరియు సమాచారం మేరకు, బ్యాంకుకు ఎటువంటి ఎన్‌కంబరెన్స్ ఉన్నట్లు నివేదించబడలేదు. బిడ్ సమర్పించడానికి ముందే, వేలానికి ఉంచిన ఆస్తుల ఎన్‌కంబరెన్స్, టైటిల్ (యాజమాన్య హక్కులు) మరియు సదరు ఆస్తిపై ప్రభావం చూపే క్లెయిమ్‌లు/ హక్కులు / బకాయిల గురించి వేలంలో పాల్గొనబోయే బిడ్డర్లు స్వంతంగా స్వతంత్ర విచారణలు చేసుకోవాలి. ఈ ఇ-వేలం ప్రకటన బ్యాంకు యొక్క ఎటువంటి నిబద్ధతను గానీ లేదా ప్రాతినిధ్యాన్ని గానీ కలిగి ఉండదు మరియు కలిగి ఉన్నట్లు పరిగణించబడదు. బ్యాంకుకు తెలిసినా లేదా తెలియకపోయినా, ప్రస్తుతం ఉన్న మరియు భవిష్యత్తులో వచ్చే అన్ని ఎన్‌కంబరెన్స్‌తో కలిపి ఈ ఆస్తులు విక్రయించబడుతున్నాయి. ఎలాంటి మూడవ పక్షం (మూడవ పార్టీ) క్లెయిమ్‌లు/ హక్కులు / బకాయిలకు అధీకృత అధికారి లేదా సెక్యూర్డ్ క్రెడిటార్ ఏవిధంగానూ బాధ్యత వహించదు. TDS / GST / ఇతర పన్నులను కొనుగోలుదారుడే భరించాలి. అలాగే వర్తించే స్టాంప్ డ్యూటీలు / అదనపు స్టాంప్ డ్యూటీ / బదిలీ ఛార్జీలు, ఫీజు మొదలైనవాటిని, మరియు అన్ని రకాల చట్టబద్ధమైన / చట్టబద్ధంకాని బకాయిలు, పన్నులు, రేట్లు, అసెస్మెంట్ ఛార్జీలు, ఫీజులు మొదలైన వాటిని కూడా కొనుగోలుదారుడే భరించాల్సి ఉంటుంది.

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఐయండి, వేలం యొక్క వివరాలు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను లేదా CM/Case Lead Officer Mob.No.97045 57261 & City Case Officer Mob.No.96669 09050 వారిని సంప్రదించవచ్చును.

ఈ నోటీసును సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ - 2002లోని రూల్ 8(6) ప్రకారం ఋణగ్రహీతలు / డైరెక్టర్ / హామీదారులు / తనఖాదారులు 15 రోజుల నోటీసుగా కూడా పరిగణించాలి.

ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నట్లైతే సదరు మొత్తముపై TDS @ 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ధర లేదా అమ్మకం ధరలలో ఏది ఎక్కువైతే దానిలో 1% TDS ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను.

తేది:08-10-2026, ప్రదేశం: విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సాక్షి క్లాసిఫైడ్స్

Services

BUSINESS SERVICE

■ రిటైర్డ్ పెన్షనర్లకు, Govt. ఉద్యోగస్తులకు, మాత్రమే పర్సనల్ ఫైనాన్స్ 50,000 నుండి 5 లక్షల వరకు సులభ వాయిదా పద్ధతిలో ఇవ్వబడును. JK FIN: 96665 47338.
[V- 16037]

Wanted

■ కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను (M/F) Premalatha Super Speciality Dental Clinic Nuzivid. లోకల్ వారికి ప్రాధాన్యత. సెల్ : 9848470700.
[C-1340831]

గమనిక

సాక్షి తెలుగు దిన పత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటన దారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.